మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# సమస్య పరిష్కరించకపోతే ఈ దఫా ఓట్లడగను..!

- బిల్లుల మంజూరులో జాప్యం చేస్తే చర్యలు తప్పవు.
- సమస్యలను పట్టించుకోని ప్రజా ప్రతినిధులను తిరస్కరించండి...
- సర్వసభ్య సమావేశంలో సభ్యుల గైర్హాజరుపై ఆగ్రహం
- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**వంగూరు,ఆగస్టు19 ప్రభాతవార్త:**మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించకపోతే రానున్న ఎన్నికల్లో నేను ఓట్లడగనని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపేర్కొన్నారు. శనివారం వంగూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ భీమమ్మ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్యసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలు శాఖల అధికారులు తమ నివేధికలను వినిపించడంతో ప్రజా ప్రతినిధులు సమస్యలను లేవనెత్తారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేగువ్వల బాలరాజు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, గుత్తేదారులు గ్రామాల్లో చేపట్టిన ప్రభుత్వ పనులకు అధికారులు బిల్లులు మంజూరు చేయడంలో జాప్యం వహించి ప్రజా ప్రతినిధుల వద్ద ఆశ పడినట్లు తెలిస్తే ఆ అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతినిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజలతో మమేకమై ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు తమ వ్యక్తిగత వ్యవహారాలపై దృష్టి కేంద్రీకరించి ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా మూడు నెలలకొకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడంతో తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి ఎలా తీసుకొస్తారని, ఆ సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని,ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులను రానున్న ఎన్నికల్లో తిరస్కరించాలని ఆయన పేర్కొన్నారు.సర్వసభ్య సమావేశానికి హాజరుకాని ప్రజా ప్రతినిధులు, అధికారులకు మళ్లీ మెమో జారీ చేయాల ని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అచ్చంపేట వెనుకబడిన ప్రాంతంలో విద్యుత్ సమస్యను పరిష్కరించడానికి ఎమ్మెల్యే నిధుల నుంచి కోటి రూ॥లు అందించానని, మా ప్రాంతంలో



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల

నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతన్నలు ధరఖాస్తు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మంజూరు చేయాలని సీఎండీతో చరవాణిలో మాట్లాడారు. మిషన్ భగీరథ అధికారులు చుట్టపు చూపుగా సమావేశాలకు హాజరు కావడం కాదని, గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు, గ్రామాల్లో పర్యటించి ఆ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆయన సూచించారు.కొన్ని గ్రామాల్లో భగీరథ నీళ్ల అందకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత పాలనలోనే తెలంగాణ రాష్ట్ర మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచారని, తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో అలాంటి దుస్థితి రావద్దని మిషన్‌భగీరథ పథకాన్ని ప్రవేశ పెట్టి ఇంటింటికి కుళాయిని ఏర్పాటు చేసి తాగునీటి కటకట కడతేర్చాలనే ఉద్దేశంతో ప్రవేశపెడితే అధికారులు నిర్లక్ష్యం వహించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న పాల కేంద్రంతో పాటు ఉప కేంద్రాల్లో పాలు పోసి జీవనం కొనసాగిస్తున్న మహిళా రైతులకు గతంలో ఏర్పాటు చేసిన మండల మహిళా సమాఖ్యను రద్దు చేసినప్పటికి ఆ సమాఖ్యకు రావాల్సిన రూ.కోటి మంజూరు చేయ



ఏపీఎం చంద్రయ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

కుండా జాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న మండల మహిళా సమాఖ్య ఏపీఎం చంద్రయ్యపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో మంజూరు చేసి మండల మహిళా సమాఖ్యకు న్యాయం చేయాలని, అలా చేసినట్లు అయితే మహిళా రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఏపీఎంపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అదే విధంగా మండలంలో మంజూరైన 21 కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందించారు.అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చాంబర్‌ను ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంధ్యారాణి, మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నారాయణరావు, సింగిల్‌విండో డైరెక్టర్ రాజారంగరావు, సర్పంచ్ లావణ్య ఎల్లగౌడ్, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, డీటీ వెంకటరమణ, ఎంఈఓ శంకర్‌నాయక్, నాయకులు లాలుయాదవ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# గృహలక్ష్మి దరఖాస్తులను ఇంటింటికి వెళ్లి విచారించాలి..

### గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ప్రకటించిన గృహలక్ష్మి పథకానికి వచ్చిన లబ్దిదారుల దరఖాస్తులను ఇంటింటికి వెళ్లి పూర్తి స్థాయిలో విచారించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎంపిడిఓలు, కమిషనర్‌లను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో గృహలక్ష్మి దరఖాస్తులపై ఎంపిడిఓలు, కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీ పరిధిలో వచ్చిన గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా ఇంటింటికి వెళ్లి విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలప్రకారం స్థలంఉండి గృహం నిర్మించుకోవడానికి వీలుగా అసలైన గృహలక్ష్మి లబ్దిదారులనుఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మండలాల వారిగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇంటింటికి వెళ్లి విచారించవలసిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసి సమర్పించాలని అన్నారు. గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీలు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

ఆసరా పింఛన్‌కు సంబంధించి భర్త చనిపోయిన వారిని గుర్తించి భార్యకు వితంతువు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారంలో భాగంగా ఈ నెల 26వ తేదీన జిల్లాకు ఉన్న లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చీర్ల శ్రీనివాసులు, డిఆర్‌డిఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ నర్సింహా, అన్ని మండలాల ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌ది అరాచక పాలన..

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించారు..
- తిరగబడదాం..తరిమికొడదాం..కార్యక్రమానికి భారీ స్పందన
- డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- హాజరైన ఏఐసీసీ కార్యదర్శులు, కాంగ్రెస్ నేతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అరాచక, అవినీతి, నిరంకుశ పాలనను, ప్రజాప్రతినిధులు అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలను వ్యతిరేఖిస్తూ డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీకి భారీ స్పందన లభించింది. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో చేపట్టిన ర్యాలీకి జిల్లాలో అన్ని ప్రాంతాలు,మండలాల నుంచి కాంగ్రెస్‌నేతలు, నాయకులు,



మహబూబ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కార్యకర్తలు భారీఎత్తున తరలివచ్చారు.కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శులు సంపత్‌కుమార్, వంశీచంద్‌రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, ఎర్రశేఖర్ తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు.ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరిస్తూ అధికార పార్టీ ఒత్తిడికి లోనై పలు పోలీస్ స్టేషన్లలో రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు చల్లా వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఖండించారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న అరాచక పాలనపై ' తిరగబడదాం.. తరిమికొడదాం..' చేపట్టినట్లు డీసీసీ అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, సంజీవ్‌ముదిరాజ్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు వసంతారాఘవేంద్రరాజు, మాజీ అధ్యక్షురాలు అనితామధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి పాల్గొన్నారు.

# కనుల పండువగా కల్యాణ మహోత్సవం..

- యాగశాలను సందర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీలోని క్లబ్ రోడ్డులో శ్రీ కృష్ణ కాలచక్రం అయుత చండీ అతిరుద్రయాగం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 80వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి సంకల్పంలో నిర్వహిస్తున్న యాగశాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి తన్మయత్వం చెందుతున్నారు. శనివారం సాయంత్రం శ్రీ భూనీళా



యాగశాలలో సామిజీతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పట్టణానికి చెందిన భక్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా కల్యాణంలో పాల్గొన్నారు. ఉదయం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి యాగశాలను సందర్శించి స్వామివారిని దర్శించుకుని, ఆయన ఆశీర్వచనం తీసుకున్నారు. ప్రస్తుతం చేపట్టిన యాగంలో భక్తులు పాల్గొంటే దేశంలోని ఆలయాలను దర్శించుకుంటే వచ్చే దేశంలోనా స్వామిజీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్, వైస్ చైర్మన్ పాలాది సారికారామ్మోహన్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, నందకిషోర్‌గౌడ్, గుండు ఉమాదేవి, ముడా డైరెక్టర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీ, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి..

**కోయిల్‌కొండ,ఆగస్టు 19 ప్రభాతవార్త :** విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో కస్తూర్బా గాంధి గురుకుల బాలికల విద్యాలయంలో అదనపు గదులకు, ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు గదులకు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నాణ్యమైన విద్యనందించే విధంగా ఉపాధ్యాయులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలో మెరుగైన వసతులను కల్పించడం రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం అన్నారు. విద్యార్థుల కోసం పాఠశాలలో కంప్యూటర్ విద్యను సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి విద్యార్థుల ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు,నారాయణపేట నియోజకవర్గం టిఆర్ఎస్ సమన్వయకర్త ఎస్.రవిందర్‌రెడ్డి, ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా, మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు లక్ష్మినారాయణగౌడ్, ఎంపిటిసి ఆంజనేయులుయాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

# అన్నాసాగర్‌లో ముగిసిన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు..

## హాజరైన రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్‌గౌడ్,ఇంద్రకరణ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి

**భూత్పూర్,ఆగస్టు19 ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్వగ్రామం అన్నాసాగర్‌లో శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మూడ్రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించిన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శనివారంతో ముగిసాయి. చివరిరోజు ముగింపు కార్యక్రమాలకు రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యే ఆల దంపతులు ఘనస్వాగతం పలికారు. వేదపండితులు మంత్రులను పూర్ణకుంభంతో ఆహ్వానం పలుకుతూ నూతన ఆల యంలోకి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మంత్రి శ్రీని వాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, అబ్రహం, అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, మున్సిపల్, మండల పరిషత్ చైర్మన్లు సత్తూరు బస్వరాజ్‌గౌడ్, కదిరె శేఖర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు మానెమోని సత్యనారాయణ, ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖర్‌గౌడ్, మూస సాయిలు, మండల రైతుబంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులుగౌడ్, నాయకులు సత్తూరు నారాయణగౌడ్, టి. మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూరు అశోక్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్, గడ్డం యాదయ్య, బోల వెంకట్రాములు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







ఎమ్మెల్యే ఆల నిర్వహించిన విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిరంజన్‌రెడ్డి,మంత్రి శ్రీనివాస్‌గౌడ్,మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

# సుపరిపాలన పొందడానికి ఓటును తమ హక్కుగా భావించాలి..

- ఓటు నమోదు, ఓటు వినియోగం, ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి యువత నడుం బిగించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి టౌన్,ఆగస్టు 19, ప్రభాతవార్త:**సుపరిపాలన పొందడానికి ఓటును తమ హక్కుగా భావించాలని, ఓటు నమోదు, ఓటు వినియోగం, ఓటు హక్కుపై ఇతరులకు అవగాహన కల్పించడానికి యువత నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. 18 సం.లు పూర్తయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడమే కాకుండా దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే సుపరిపాలన ఆశించవచ్చని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా శనివారం ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు వనపర్తి జిల్లాలో 5 కిలోమీటర్ల పరుగు పందెం కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రక్షిత మూర్తితో కలిసి 5కె రన్ ప్రారంభించారు. శనివారం ఉదయం 7 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం నుండి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంవరకు సాగిన 5కెరన్‌లో దాదాపు 5వేలకుపైగా విద్యార్థిని విద్యార్థులు,పౌరులు, ప్రజాప్రతినిధులు,అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.6కేటగిరీల వారీగా జూనియర్ కళాశాల వద్ద 7 గంటలకు ప్రారంభమైన 5కె రన్ 8గంటలకు సమీకృత జిల్లా కార్యాలయం వద్ద ముగిసింది.అనంతరం 5కె పరుగులో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ బహుమతులు అందజేశారు.పదో తరగతిలోపు కేటగిరీలో విద్యార్థులు లోహిత్ కుమార్, రమేష్ కుమార్, సమీర్‌లకు వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. ఇదే బాలికల కేటగిరీలో కావ్య, అక్షిత, ఐశ్వర్యలకు బహుమతులు వచ్చాయి. ఇంటర్మీడియట్ కేటగిరిలో విజయ్,భాస్కర్,నితీష్‌లకు,బాలికల విభాగంలో నందిని,మహేశ్వరి,సంజనలు విజేతలుగా నిలిచారు.ఓపెన్ కేటగిరిలో శివకుమార్,వెంకటేష్,ఆదిత్య,మహిళల విభాగం ఓపెన్ కేటగిరిలో పద్మ,శివరాణి, అనూష రాథోడ్‌లు విజేతలుగా బహుమతులు పొందారు. దీంతోపాటు ఏడు సంవత్సరాలలోపు పాలొనగన్న బాలబాలికలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్ రఘునాథ్ రెడ్డి, ఎన్‌సిసి క్యాడెట్లకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు కలెక్టర్‌తో సెల్ఫీలు దిగడానికి పోటీలు పడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల , కళాశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాల బాధ్యులు పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి అల్పాహారం కింద పండ్లు, బిస్కెట్లు, పళ్ల రసాలు అందించారు.



జెండా ఊపి 5కె రన్ ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్



5కె రన్ పరుగు తీస్తున్న జిల్లా కలెక్టర్

# ఓటర్లలో అవగాహన కల్పించేందుకే రన్..

## మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్





5కె రన్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ జి.రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఎన్నికలలో ఓటు వేయటం, ఎన్నికలలో పాల్గొనే అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో శనివారం 5కె రన్ నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తెలిపారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ స్టేడియం నుండి ఐ ఓట్ ఫర్ ష్యూర్ అన్న అంశంపై ఏర్పాటు చేసిన 5కె రన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ 5కె రన్ ద్వారా ప్రజలు, ముఖ్యంగా ఓటర్లు ఎన్నికలలో ఓటు ఎలా వినియోగించుకోవాలో, అదేవిధంగా ఏ విధంగా ఎన్నికలలో పాల్గొనాలనే విషయంపై విస్తృత స్థాయిలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాక 5కె రన్ ఫిట్‌నెస్‌కు సైతం పనికి వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఎన్నికలలో పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువ ఉన్న దృష్ట్యా ఈసారి పట్టణ ప్రాంతాలలో ఓటుశాతం పెరిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గతకొన్ని రోజులుగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో సంచార వాహనాల ద్వారా ప్రత్యక్షంగా ఈవిఎంలను ఉపయోగించడం ద్వారా ఓటువేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. 5కెరన్‌కు పెద్దఎత్తు తరలివచ్చిన యువత, విద్యార్థులు జిల్లా అధికారులు సిబ్బంది అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఇంఛార్జి అదనపు కలెక్టర్ డి. ఆర్‌డిఓ యాదయ్య,సమాచారశాఖ ఎడియు వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.కృష్ణ,సిపిఓ దశరథం,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్,డీఎస్పీ మహేష్, ఎపిడి శారద, మహబూబ్‌నగర్ అర్బన్ డిప్యూటి తహసిల్దార్ రాజగోపాల్, సిబ్బంది ఇతర స్పోర్ట్స్,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళా కారులు, ఓటుహక్కు ప్రాధాన్యతపై వారి పాటల ద్వారా ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్లకార్డులను ధరించి ఐ ఓట్ ఫర్ స్యూర్ అనే నినాదాలతో నేను ఖచ్చితంగా ఓటు వేస్తానని తెలియజేస్తూ స్టేడియం గ్రౌండ్ నుండి అశోక్ థియేటర్ చౌరస్తా తిరిగి స్టేడియం కు 5కె రన్ చేరుకుంది.



5కె రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు యువకులు

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం...

- ఓటు ప్రతి పౌరుడి అస్తిత్వానికి ప్రతీక
- ప్రపంచ స్థితిగతలను మార్చే శక్తి ఓటుకే ఉంటుంది: జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ఉదయం నాగర్‌కర్నూల్‌పట్టణంలోని బాలుర జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం వరకు యువతీ, యువకులు విద్యార్థులో ఐ ఓట్ ఫర్ షూర్ (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అనే నినాదంతో 5కే రన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, ఎస్పీ కే.మనోహర్‌తో కలిసి కలెక్టర్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి రన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటర్ కార్డుల్లో పోలింగ్ కేంద్రం, చిరునామా, పేరు, ఇతర వివరాలు తప్పుగా ఉన్నట్లు అయిఏ వాటిని సవరించుకోవాలని సూచించారు. ఒక నియోజకవర్గం నుంచి వేరే నియోజకవర్గంపరిధిలోకి ఇల్లుమారి ఉంటే ఓటరుకార్డును బదిలీ చేసుకోవాలన్నారు.అందుకు వేర్వురు ధరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు.అవన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉన్నాయని,ఎవరికి వారు స్వయంగా ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు.దగ్గర్‌లోని తహసీల్దార్ కార్యాలయాల్లోను అందజేయవచ్చునన్నారు.ఓటుహక్కు పవిత్రమైనదని, పరిపాలన విధానానికి ఆయుధం లాంటిదని, అందుకే ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవడం ప్రజల ప్రధాన కర్తవ్యమని, అప్పుడే దానికి స్థారకత ఉంటుందని తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో నేడు 5కే రన్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ కె.మనోహర్ మాట్లాడుతూ ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతి రహిత పాలన అందించే సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఈ ఓటు ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలన్న సమాజమే ప్రజా సంక్షేమానికి నాంది పలుకగలదన్నారు. ప్రతి పౌరుడ అస్తిత్వానికి ప్రతీక ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు ఉన్నదని, ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరమన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి మనం బాగు పడాలి అనే తాపత్రయం ఉండటమే కాకుండా అందుకు ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమే అని చెప్పారు. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మోహన్‌కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్‌జీ, నాగర్‌కర్నూల్ తహసీల్దార్ చంద్రశేఖర్,యువతీ,యువకులు ఉన్నారు.



5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



5కే రన్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

## ఓటమి గెలుపుకు నాంది...

**మండల పాఠశాల స్థాయి క్రీడలు ప్రారంభం**



**కల్వకుర్తిరూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి స్నేహభావంతో ముందుకు సాగాలని నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావిస్తూ క్రీడాకారులు సమయస్ఫూర్తితో ముందుకు సాగాలని ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మండల పాఠశాల స్థాయి క్రీడా పోటీల్లో క్రీడాకారులను ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు స్నేహ పూర్వక వాతావరణంలో కొనసాగాలని ఆయన వారు సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొందూర్ గోవర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయగౌడ్, ఎంఈఓ బాసునాయక్, పలువురు ప్రజా ప్రతినిధులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## ఓటు ప్రాధాన్యతను వివరిస్తు 5కే రన్




**దేవరకద్ర, ఆగస్టు 19 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం 5కే రన్ నిర్వహించారు. ఓటు యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ఈ 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యంపీపీ రమాశ్రీ కాంత్‌యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గూండా పెద్దఎత్తున ర్యాలి నిర్వహించారు. భారతదేశ పౌరులందరికి భారత రాజ్యాంగం కల్పించిన మహోన్నతమైన హక్కు ఓటు అని అధికారులు, ప్రజాప్రతినిధులుఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి నటరాజ్, యంపీడీఓ శ్రీనివాస్, తహశీల్దార్ శ్రీనివాసులు ఎస్ఐ వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, దేవరకద్ర పిఏసిఎస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, వ్యవసాయమార్కెట్ చైర్మెన్ విజయ వెంకటేశ్, ఓఈ సీత్యానాయక్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి, మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, నాయకులు మున్నూరు బాల్‌రాజ్, కేవి. రాజు, చంటి, అంజి, మణిదీప్, శ్రీను, రాము, అరుణ్, లతోపాటు అధికారులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విధ్యార్థులు, ప్రజాప్రతి నిధులు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ..



**కల్వకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి మాత ఆలయ నిర్మాణాన్ని నిర్మించాలని సంకల్పించి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ సరస్వతి విద్యాపీఠం పాలమూరు విభాగ ఉపాధ్యక్షులు మద్ది అనంతరెడ్డి, స్థానిక ప్రబంధ్దకారిణి అధ్యక్షులు డాక్టర్ దామోదర్‌రెడ్డి, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు రమేష్‌బాబులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, శ్రీరాములు, రీజియన్ చైర్మన్ ఇరువెంటి రమేష్, డిస్ట్రిక్ అధికారి గుగ్గిళ్ల శంకర్, దాచేపల్లి మనోహర్, వీరబొమ్మ సురేష్, నీల లింగం, అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు, శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి అశోక్‌కుమార్, ధనలక్ష్మి, వాసవీక్లబ్ సభ్యులు కూన కిశోర్‌కుమార్, వీరమళ్ల పాండు, గందె రవి, చింతనూరి భరత్ తదితరులు ఉన్నారు.

## బస్తీ దవాఖానలో ఎఎన్ఎం, ఆశాలకు అవగాహన



**కల్వకుర్తి, ఆగస్టు19 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని పాత మున్సిపాలిటి కార్యాలయంలో నిర్వహించిన బస్తీ దవాఖాన కార్యక్రమంలో ఎఎన్ఎం, ఆశా వర్కర్లకు ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకు ముందస్తుగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హజరయ్యారు. వర్షకాలంలో సీజనల్ వ్యాధులు మొదలయ్యే ప్రమాదం ఉందని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఇబ్బందులు పడవద్దని, ముందస్తుగా ప్రజలకు వైద్య సిబ్బంది సలహాలు, సూచనలు అందించడంతో పాటు మందులను పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సాయినాథ్, సుమిత, నాగమణి, భాగ్య, ఇందిర, స్వాతి తదితరులు ఉన్నారు.

## ఆధ్యాత్మికంగా ఆలయాలను నిర్మించుకుందాం

**అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు**

**ఉప్పునుంతల, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాల్లో తెలంగాణ సనాతన ధర్మాన్ని అలవర్చుకుని ఆధ్యాత్మిక శోభను సంతరించుకునేలా అన్ని హంగులతో ఆలయాలను నిర్మించుకుందామని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని గువ్వలోనిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి భూమిపూజ చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తూ ఆలయాల నిర్మాణం కోసం భారీ నిధులు కేటాయించడం జరిగిందని అందులో భాగంగానే ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి 30లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు అర్చకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో మహిళలు బతుకమ్మ ఆడుతూ స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజ్, సర్పంచ్ రాఘవులు, సత్యనారాయణరెడ్డి, వెంకట్, ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ఆంజనేయస్వామికి జలాభిషేకం



**చిన్నచింతకుంట, ఆగస్టు 19 ప్రభాతవార్త :** ప్రత్యేక శ్రావణమాస మొదటి శనివారం రోజు శ్రీ ఆంజనే యస్వామి విగ్రహానికి పవిత్ర జలాలతో నిర్వహిస్తారు. ఈ మొదటి శనివారం శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి భక్తులు భజన కీర్తనలతో పురవీధుల గుండా బయలుదేరి గ్రామ సమీపంలో గల శ్రీ ఆంజనేయస్వామి బావి దగ్గర కొత్త మట్టికుండలో ని జలాలకు పూజలు నిర్వహించి అక్కడినుండి గోవింద నామస్మరణ, భజన కీర్తనల నడుమ ఊరేగింపు కొనసాగింది. ఆయా మార్గాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. పవిత్ర జలాలను శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి చేర్చి అక్కడ స్వామివారి విగ్రహానికి పవిత్ర జలాలతో పూజారులు భక్తి శ్రద్ధలతో అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకపూజలు నిర్వహించి, భక్తులకు నైవేద్యంతో పాటు ఉచిత అన్నదానం చేశారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## అదుపు తప్పి డిసిఎం డ్రైవర్ మృతి..!!

**భూత్పూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :** జాతీయ రహదారి 44పై డిసిఎం అదుపుతప్పి డ్రైవర్‌కు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన శనివారం భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వీపనగండ్ల మండలం సంపత్రావ్‌పల్లికి చెందిన ఒర్రె వెంకటేష్ (30) నంద్యాల నుండి సిద్దిపేటకు శుక్రవారం రాత్రి గొర్రెల లోడ్‌తో వెళ్తుండగా భూత్పూర్ పరిధిలోని శేర్పల్లి వద్ద డిసిఎం ముందు వెళ్తున్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో డిసిఎం లారీకి గుద్దుకుని అదుపు తప్పడంతో డిసిఎం డ్రైవర్ వెంకటేష్ తలకు శరీర భాగాలకు బలమైన గాయాలు కాగా వెంకటేష్‌ను జిల్లా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మృతుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి:ఎమ్మెల్యే



**ఊట్కూర్, ఆగస్టు19 ప్రభాతవార్త:** ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత రాత పుస్తకాలను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యేమాట్లడుతూ ప్రభుత్వం విద్యవికాసం కోసం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నదని, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని గొప్ప లక్ష్యాన్ని పెట్టుకుని దానిని సాధించుట కోసం కృషి చేయాలని తెలిపారు. అన్ని వృత్తులకన్నా ఉపాధ్యాయవృత్తి ఎంతో ఉన్నతమైనదని గురువుల మాటను శ్రద్ధగా చదువుకుంటూ గొప్ప స్థానానికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసిసభ్యులు అశోక్‌గౌడ్, వైస్ ఎంపిపి ఎల్లగౌడ్, గ్రామ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు రవిప్రసాద్‌రెడ్డి, రైతు సమన్వయకర్త సుధాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో పెట్రేగిపోతున్న అవినీతి..!





గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి

- **షేక్ హ్యాండ్ ఇచ్చి చేతులు కడుక్కుంటున్న మంత్రితో పేదల బతుకులు మారతాయా?**
- **తెలంగాణలో వందల కోట్లకు పడగలెత్తుతున్న టీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు**
- **రాష్ట్రంలో నిర్భాగ్యులుగా మిగిలిపోతున్న పేద ప్రజలు**
- **గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు తప్ప డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మచ్చుకైనా కనిపించడం లేదు**
- **కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.4వేలకు ఆసరా పెన్షన్లు, ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ**
- **గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, వనపర్తి నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి**
- **అభివృద్ధి మంత్రం అవినీతిమయం..., బీఆర్ఎస్ పాలనలో నిర్భాగ్యులుగా మిగిలిపోతున్న నిరుపేదలు**

**వనపర్తి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పేద ప్రజలకు షేక్ హ్యాండ్ ఇచ్చి చేతులు కడుక్కుంటున్న మంత్రితో పేద ప్రజల బ్రతుకులు మారుతాయా అని? అభివృద్ధి పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని వందలు, వేల కోట్లకు బీఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు పడగలెత్తారని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ తూడి మేఘారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేదలు నిర్భాగ్యులుగా మిగిలిపోతున్నారని తెలంగాణ రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి మంత్రంతో అవినీతి పాలన కొనసాగిస్తున్నారని రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేనారెడ్డి, మేఘారెడ్డిలు విమర్శించారు. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో చేపట్టిన కార్యక్రమంలో వారి ఇరువురు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల మధ్యన బాణసంచా కాల్చి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని గడప గడపను సందర్శించారు. గ్రామంలో ఇంకా నిరుపేదలు నిరుపేదలుగానే మిగిలిపోయారని అభివృద్ధి అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి అల్వాల గ్రామానికి వచ్చి అభివృద్ధిని పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. అల్వాల గ్రామంలో పక్కా ఇల్లు లేని నిర్భాగ్యులు ఎందరో ఉన్నారని చిన్న చిన్న గుడిసెలు వేసుకుని కుటుంబాలు దినదినగండంగా బ్రతుకును వెళ్లదీస్తున్న పాలకవర్గానికి ప్రజాప్రతినిధులకు చీమ కుట్టినట్లు కూడా లేదని కేవలం అభివృద్ధిని చెప్పుకుంటు పోతున్నారే తప్ప పల్లెల్లోని నిరుపేదల జీవితాలను గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధ మహిళలు రోదిస్తు వారి నిరుపేద జీవిత ఆవేదనను వెళ్లగక్కారు. తమ కుటుంబాలను పట్టించుకునే వారు లేరని తమకు ఏదైనా సహాయం చేయాలంటూ వారు అర్జించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... గ్రామాలలో నాడు ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా నిర్మించిన నిర్మాణాలు ఉన్నాయని ఏ ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని వారు పేర్కొన్నారు. కేవలం ప్రభుత్వ భవనాలు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలపై దృష్టి పెట్టి పల్లెలను పట్టించుకోకుండా వదిలేశారని వారు విమర్శించారు. షేక్ హ్యాండ్ ఇచ్చి చేతులు కడుక్కునే మంత్రులున్న ఈ రోజుల్లో నిరుపేదల బతుకులు దుర్భర పరిస్థితిలో ఉంటున్నాయని వారు అన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఏ ఆరోగ్య సమస్య ఉన్న చికిత్స అందించే వారని, నేడు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి నిరుపేదకు లక్షల్లో ఖర్చులు తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు రూ.4వేలు పింఛన్ ఇస్తామని, రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, యూత్ డిక్లరేషన్ , రైతు డిక్లరేషన్ పథకాలను పక్కాగా అమలు చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 46 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి మేఘారెడ్డి, శివసేనారెడ్డి లు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ప్లీనరీ విజయవంతం చేయండి..

**అసెంబ్లీ టికెట్ ముదిరాజ్‌లకు కేటాయించాలి**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండపల్లి శ్రీను**



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 25వ తేదీన ముదిరాజ్ ప్లీనరీ విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండపల్లి శ్రీను జిల్లా కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా ప్రాతిపదికన దామాషా ప్రకారం ముదిరాజ్‌లకుసీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ముదిరాజ్ జనాభా కలిగిన ఉమ్మడి మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాలలో ప్రతిజిల్లాకు రెండు అసెంబ్లీసీట్లు కేటాయించాలని అన్నారు. మరీ ముఖ్యంగా నారాయణపేట, మక్తల్, ముదిరాజ్‌ల కంచుకోటగా ఉందని ఈ రెండు అసెంబ్లీ కేంద్రాలలో ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకులను డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగాల్లో అనేకతరాలుగా జరుగుతున్న అన్యాయం నివారణకు బిసిడి నుండి ముదిరాజ్‌లను బిసిఎ లోకి మార్చే ప్రక్రియను కొనసాగించాలని బిసి కమిషన్ ద్వారా వెంటనే చేపట్టాలన్నారు. అన్ని జిల్లాలో ఫిషరీ సొసైటీల ఎన్నికలు పూర్తిచేసి తెలంగాణ రాష్ట్ర ఫిషరేస్ ఫెడరేషన్ ఎన్నికలు జరిపించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, దామరగిద్ద సింగిల్ విండో అధ్యక్షులు పుట్టే ఈదప్ప, తెలంగాణ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి రిషి, ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షుడు నరసింహ, మక్తల్ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు వల్లంపల్లి శివశంకర్, ఉజ్జల్లి, బసవరాజ్, అంజయ్యచారి, వాకిటిరాజు, గుడిసె నరసింహులు, ఆంజనేయులు, కట్ట నర్సింలు, మల్లేష్; మారుతి పాల్గొన్నారు.

# బాధితులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత..



బాధితులకు వంట సామాగ్రి అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

**అమరచింత , ఆగస్టు 19, ప్రభాతవార్త:** అమరచింత పట్టణంలో ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి మిద్దెలు , పెంకుటిల్లు కూలిపోయిన వారికి వంట సామాగ్రి , స్టీల్ వస్తువుల కిట్టును తాట్‌పాల్ కవర్లు, దుప్పట్లను అమరచింత మండల పరిధిలోని బాధితులకు అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ చేతుల మీదుగా బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ మాట్లాడుతూ... ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా సేవలు ప్రశంసనీయం అని ఇల్లు కూలిపోయిన బాధితులకు వెంటనే స్పందించి వారికి కావాల్సిన సామాగ్రిని అందజేసినందుకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వనపర్తి జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ కలాంపాషా మాట్లాడుతూ... ఇటీవలే కురిసిన కుండపోత వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా బాధితులకు చేయూత అందిస్తున్నట్లు రాష్ట్ర కమిటీ వారు పంపిన సామాగ్రి కిట్లను బాధితులకు అందజేస్తున్నట్లు వనపర్తి జిల్లా చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ ఆదేశానుసారం బాధితుల ఇళ్ల వద్దకు వెళ్లి సామాగ్రి అందజేయాలని వారికి అండగా ఉండాలని విపత్కర బాధితులకు రెడ్‌క్రాస్ సొసైటీ చేయూత ఇవ్వడంలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, దేవరకొండ లచ్చన్న, తిరుమల బుచ్చన్న, బాధితులు వెంకటేశ్వరమ్మ, రసూల్ బీ , లక్ష్మన్న, పద్మమ్మ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి..

**- బాల కార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - పెద్దమందడి కేజీబీవీలో అవగాహన సదస్సు**



అవగాహన కల్పిస్తున్న ఐసీపీఎస్ సోషల్ వర్కర్ నరేందర్

**వనపర్తి టౌన్ , ఆగస్టు 19, ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాల కార్మిక నిషేధ, నియంత్రణ సవరణ చట్టం 2016పై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఐసీపీఎస్ సోషల్ వర్కర్ నరేందర్ మాట్లాడుతూ... ఈచట్టం ప్రకారం 14ఏళ్లలోపు పిల్లలను ఎలాంటి పనుల్లో నియమించుకోకూడదు అని, 15 – 18 ఏళ్లలోపు పిల్లలతో ప్రమాదకర పనులను చేయించకూడదని గతంలో అమలులో ఉన్న చట్టం ప్రకారం ప్రమాదకర పనులను మాత్రమే పిల్లలతో చేయించకూడదు 2014లో ఈ చట్టానికి సవరణ చేసిందన్నారు. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ప్రస్తుత చట్టం ప్రకారం పిల్లలతో ఎలాంటి పని చేయించుకున్న ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు శిక్షణ తో పాటు 50వేల రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. కుటుంబం నిర్వహిస్తున్న సంస్థల్లో ప్రమాదకరం కానీ పనులను మాత్రం బడి నుండి వచ్చాక గాని సెలవు రోజుల్లో గాని పిల్లలు చేసుకోవచ్చని, అక్రమ రవాణా నిరోధక చట్టం ప్రకారం భారత రాజ్యాంగంలోఆర్టికల్ 23 శ్రమ దోపిడీ నిమిత్తం మనుషులను అక్రమ రవాణా చేయడం, 1956 అక్రమ రవాణా బిల్లు 2006 లో ఈ రెండు అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రధానంగా ఉపయోగపడే చట్టాలు ఈ చట్టం ప్రకారం బాలల , మహిళల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించబడిందని, ఇది స్త్రీ, పురుషులు ఇద్దరికీ పిల్లలకు కూడా వర్తిస్తుందని, వయసుతో సంబంధం లేకుండా వ్యక్తులను లైంగిక దోపిడీ , అక్రమ రవాణా చేయడం వినియోగించడం ఈ చట్టం ప్రకారం నేరం అని వివరించారు. బాల్య వివాహ నిషేధిత చట్టం 2006 స్కూల్ డ్రాప్ అవుట్, ఫోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో చైల్డ్ లైన్ సూపర్‌వైజర్ అశోక్ కుమార్, చైల్డ్ లైన్ కౌన్సిలర్ రాజేష్ కుమార్, సుధ, ఎస్‌వో లక్ష్మి, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవం..



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19, ప్రభాత వార్త:** జడ్చర్ల పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని ఫొటోగ్రఫీ కార్యాలయంలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫర్లు అందరూ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్కార భారతి సభ్యుడు రాధాకృష్ణ, ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమని, ఫొటోగ్రాఫర్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్, నాగరాజు, శ్రీను, వెంకటేశ్, శేఖర్, చంద్రమౌళి, సూరి, తిరుపతి ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన కళాశాల విద్యార్థులు




**కల్వకుర్తి, ఆగస్టు19 ప్రభాతవార్త:** సామాజిక అవగాహనలో భాగంగా శనివారం ఒక అంశంపై విద్యార్థులకు ప్రత్యేకమైన అవగాహన రావడానికి శనివారం సావిత్రిబాయి పూలే కళాశాల విద్యార్థులను కల్వకుర్తి పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వాతావరణం, పోలీసులు ప్రజలతో మమేకమై చేస్తున్న సేవలపై ఫ్రెండ్లీ పోలీస్ చట్టాలపై గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయంపై పోలీసుల సహాయం ఎలా తీసుకోవచ్చనే అంశాలపై ఎస్ఐ రమేష్‌యాదవ్, హెడ్ కానిస్టేబుల్ వివరించారు. పోలీస్ సిబ్బంది కళాశాల విద్యార్థులను, యాజమాన్యాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రాజేందర్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## తిరగబడు, తరిమికొట్టు..

**తాలూకా కో ఆర్డినేటర్, జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ**



**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే తిరగబడు, తరిమికొట్టు కార్యక్రమానికి తాలూకా కో ఆర్డినేటర్లుగా ఎంపికైన తోటి కాంగ్రెస్ పార్టీ సోదరులు బల్గెర నారాయణరెడ్డి, గంజిపేట శంకర్, విజయకుమార్, వీరుబాబు, రాజీవ్‌లకు తాలూకా కో ఆర్డినేటర్ జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీ పిలుపు ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తూ, నిరుపేదలను మోసం చేస్తున్న విషయం ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జరుగుతున్న తిరగబడు, తరి మికొట్టు కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ జెండా గద్వాల కోటపై ఎగురవేసేందుకు కలిసి పని చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు.

## ఎల్ఓసీ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మర్రి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నాగరాజుకు మెరుగైన వైద్య చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్ఓసీని శనివారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని నిస్సాహస్థితిలో ఉన్న కుమ్మెర గ్రామానికి చెందిన నాగరాజు కుటుంబానికి ఎల్ఓసీని అందించి నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. నాగరాజు కుటుంబం పేద కుటుంబం కావడంతో ఆ కుటుంబాన్ని ఆదుకొని నాగరాజుకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఎల్ఓసీని అందించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా బోనాలు..



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 19, ప్రభాతవార్త:** జడ్చర్లలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తాటిచెట్టు మైసమ్మ ఆలయంలో శుక్రవారం నిర్వహించిన బోనాల ఉత్సవాలకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. నైవేద్యం సమర్పించి అమ్మవారిని వేడుకున్నారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, వర్షాలు బాగాపడాలని, పంటలు బాగా పండాలని వేడుకున్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ వితరణ



**ఉప్పునుంతల, ఆగస్టు 19 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలకు శనివారం ఇమ్మడి సైదులు, మోట మారి మధు లు రూ. 30 వేల విలువ గల రెండు కంప్యూటర్లు వితరణ చేశారు. ప్రాథమిక స్థాయినుంచే కంప్యూటర్ విద్యను నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. కార్య క్రమంలో కంప్యూటర్ దాతలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇమ్మడి సైదులు, మోటమారి మధు, కాంప్లెక్స్ హెచ్ఎం హన్మంతురెడ్డి, ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మినారాయణ, బాలమణి, వెంకటేష్, పద్మావతి విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు ముత్యాలు ఆశయాలను కొనసాగిద్దాం

● వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి ● ఘనంగా వెల్దండ జాతిపిత బిక్కుమండ్ల ముత్యాలు 50వ వర్ధంతి వేడుకలు



ముత్యాలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఆగస్టు19, ప్రభాతవార్త:** మహాత్ములు కొందరే పుడుతారు. పుట్టాక కొందరు మహాత్ములవుతే... మొదటి కోవ గాంధీజీ అయితే...రెండో కోవకు చెందిన వారు బిక్కుమండ్ల ముత్యాలు. అందుకే గాంధీజీ దేశానికి జాతిపిత అయితే...బిక్కుమండ్ల ముత్యాలు వెల్దండ, కల్వకుర్తి ప్రాంతాలకు జాతిపితగా నిలిచారు. అనితర సాధ్యమైన బాపుజీ బాటలో నడిచి దేశానికే ఆదర్శంగా నిలిచారు.స్వాతంత్ర్య సమరయోధులు, వెల్దండ తొలి సర్పంచ్, కల్వకుర్తి తొలి సమితి అధ్యక్షులు బిక్కుమండ్ల ముత్యాలు ఆశయాలను కొన సాగించాలని వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ, వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బిక్కుమండ్ల ముత్యాలు 50వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ భూపతిరెడ్డి అధ్యక్షతన బిక్కుమండ్ల ముత్యాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆలయంలో బిక్కుమండ్ల ముత్యాలు పేరిట ప్రత్యేక పూజలు గావించి గ్రామంలో నెలకొల్పిన ముత్యాలు కాంస్య విగ్రహం వద్దకు చేరుకొని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో కలిసిబిక్కుమండ్ల విగ్రహానికి సర్పంచ్‌తో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా గుండాల రోడ్డులోని కస్తూర్బా పాఠశాలలోఉన్నఆయన సమాధి వద్దకు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులుగ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు విచ్చేసి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బిక్కుమండ్ల కనిపిస్తే కాల్చేస్తామని హెచ్చరించినా... వెన్నుచూపని ధీరుడు.నాటి బ్రిటిష్,నిజాం సర్కార్‌లను ఎదురించి దేశ దాస్య శృంకలాలు తెంచడానికి తెగించి పోరాడిన యోధుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో కర్నూల్‌లోని జైలులో కొద్ది రోజులు ఉన్నారన్నారు. సబర్మతి ఒడ్డున బాపూజీ ఆశ్రమానికి చేరుకొని అక్కడ గాంధీజిని కలిసి ఆయన స్ఫూర్తిని పొందారు.ఆ తర్వాత జీవితాంతం బాపూజీ చూయించిన ఆశయ సాధనలో నడిచారని ఆయన పేర్కొన్నారు.నిలువెల్ల స్వార్థం,బంధుప్రీతి రాజ్యమేలుతున్న సమాజంలో సేవేలక్ష్యంగా... సత్యమే మార్గంగా సొంత గూడు లేకున్నా నిజాయితీగా బ్రతికినమహ మనిషి ముత్యాలుఅని ఆయన సేవలను కొనియాడారు.కల్వకుర్తినియోజకవర్గంలోనే వెల్దండ గ్రామానికి మొదటగాతాగునీరు,విద్యుత్ సౌకర్యం కల్పించారని ఆయన గుర్తు చేశారు.ఆయనకు ఉన్న 12 ఎకరాల స్థలంలో విద్యాలయాల కోసం ఉచితంగా అందజేశారు. అట్టి స్థలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మోడల్ స్కూల్,కస్తూర్భావిద్యాలయాలు నేడు విరాజిల్లుతున్నాయి. బిక్కుమండ్ల వర్ధంతి వేడుకల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని నివాళుల ర్పించారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులకు బహుమతు లను అందించారు.కార్యక్రమంలో సంఘ సేవకులు పాపిశెట్టి రాము, ఎంపీటీసీలు ఉమావిజయేందర్‌రెడ్డి, జ్యోతి నిరంజన్, ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ప్రధానోపాధ్యాయులు అంజయ్య,తిరుపతిభాయి, జైపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ,కోఆప్షన్ సభ్యులు ఎండీ.అలీమ్, అంజన్‌రెడ్డి, తాటికొండ కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రాము,ప్రభాకర్, శ్రీనునాయక్, వెంకటేష్ ముదిరాజ్,జంగిలి యాదగిరి, సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పీఆర్‌ఓ మిర్యాల రాజయ్య,సభ్యులు కుమారస్వామి,బిక్కు మండ్ల శ్రీను, శివ,సంతోష్, రాఘవేందర్ ఉన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

# బిజెపి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

◆ అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇల్లు, బిసిబంధు, గృహలక్ష్మి పథకం, దళితబంధు వెంటనే అందజేయాలి : బిజెపి మండల అధ్యక్షుడు ప్రభునాయక్

**గండీడ్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గండీడ్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు గండీడ్ మండల అధ్యక్షుడు ప్రభునాయక్ అధ్యక్షతన జరిగిన డబుల్‌బెడ్‌రూం ఇల్లు, గృహలక్ష్మి పథకం, బిసి బంధు, ఇతర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికి కేటాయించాలని కోరుతూ బిజెపి శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. తదనంతరం తహసిల్దార్‌కు మెమొరాండం అందజేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎన్నికలు మరో మూడు నెలల్లో సమీపిస్తుండడంతో ఆచరణకు సాధ్యం కానటువంటి హామీలతో కెసిఆర్ ఓట్ల రాజకీయం మొదలుపెట్టారన్నారు. ఇప్పటివరకు వచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా సరిగా అమలు చేయలేదని, ఎక్కడో ఒకచోట టిఆర్ఎస్ నాయకులకు తప్ప ఈ పేద వారికి ఏ పథకం అందించలేదని టిఆర్ఎస్ పాలనను ఎండగట్టారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకై తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పేదలందరికి డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి 9 సంవత్సరాలు గడుస్తున్న డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేదు.ప్రతి సంవత్సరం ఇస్తామని మోసపూరితమైన హామీలు ఇస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుకుంటూ వస్తుందన్నారు.ఈ ప్రభుత్వం ఒక్కొక్క నియోజకవర్గా నికి దాదాపు 5వేల ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఒకటి కూడా పంపిణీ చేయలేదన్నారు. అర్హులైన వారందరికి ఖాళీ జాగా ఉంటే ఇల్లు కట్టుకోవడానికి అట్లాగే ఇల్లు పాడు అయిపోయి ఉంటే రిపేరు చేసుకోవడానికి 5 లక్షలు ఇస్తామని వాగ్దానం చేసి దాన్నిమూడు లక్షలకు కుదించి కేవలం మూ డు రోజుల సమయాన్ని ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం మోసపూరిత చర్య అని తెలిపారు. బిసిలందరికి ప్రయోజనం చేకూరేలాగా బిసి బంధు ప్రకటిస్తానని వాగ్దానం చేసి మోసపూరితంగా బిసిలో కొన్ని కులాలకు మాత్రమే వర్తించే విధంగా అదికూడా లక్ష రూపాయలకే దాన్ని కుదించి బిసిలను తీవ్రంగా వంచించిన ప్రభుత్వం వెంటనే అన్ని కులాలకు వర్తించే విధంగా మార్చాలని ప్రకటించిన మొత్తాన్ని అర్హులైన బిసిలందరికి అందజేయాలని డిమాండ్ చేశారు. అనేక పథకాలను మోసపూరితంగా ప్రకటిస్తూ ప్రజలను ఈ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. కొత్తరేషన్ కార్డులు, పెన్షన్ల కొరకు అనేకమంది అర్హులు ఎదురుచూపులు చూస్తూనే ఉన్నారని అన్నారు. సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ విస్తారక్ నర్సింలు, మాజీ మండల అధ్యక్షుడు శంకర్‌నాయక్, మైపాల్‌గౌడ్, సీనియర్ నాయకులు ఆశన్నగౌడ్,బిజెవైఎం జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిరెడ్డి, ఉపాధ్యక్షులు ఆలేటి నర్సింలు, ఈటె శ్రీనివాస్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు చాకలి బాలయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు నర్సయ్య, ఎస్టీమోర్చా మండల అధ్యక్షుడు గ్యాంగ్యానాయక్, శక్తి కేంద్రం ఇంఛార్జి గొడుగు రాములు, నాయకులు గాజుల రాములు,హనిమిరెడ్డి,హర్షవర్ధన్,బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పిస్తున్న దృశ్యం

## సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు



నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు19 ప్రభాత వార్త:** ఈ నెల 21న సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో మద్యం దుకాణాలకు వేలం పాట ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమా న్ని రద్దు చేయబడిందని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నూతన మద్యం దుకాణాల కొరకు లక్కీ డీప్ ఉన్నందున ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని గ్రామ, మండలాల నుంచి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఎవరు కూడా ప్రజావాణికి రాకూడదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం యూనియన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ వేడుక నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. 30 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను సంఘం ఆధ్వర్యంలో సన్మానకార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఫోటో గ్రాఫర్స్‌కు స్మైల్ ప్లీజ్ అంటూ ప్రతి ఒక్కరిని నవ్విస్తూ ప్రతి శుభకార్యాన్ని తమదే అనుకుంటూ తమన భుజాలపై వేసుంటూ ప్రతిబంధం మా అనుబంధమనుకుంటూ ఆ అనుబంధం తాలూకా అద్భుతాలను బంధిస్తూ ఆ అద్భుతాలను అల్బుమ్‌గా మలిచి తర తరాలకు పాతుకుపోయే గుర్తులను మిగిల్చే ప్రతి ఫోటో వీడియో గ్రాఫర్స్‌కు నేడు ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చి పెట్టిన రోజుఈరోజు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఫోటోగ్రాఫర్లు స్మరించుకున్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఫోటోగ్రాఫర్లు తదితరులు ఉన్నారు.

## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా జె.వెంకటరమణ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ సీపీఓ భూపాల్‌రెడ్డి ఒక నెల రోజుల పాటు వ్యక్తిగత సెలవుపై అమెరికా వెళ్తు న్నందున వనపర్తి జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి జె.వెంకటరమణకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా అదనపు బాధ్యతలను ఆ శాఖరాష్ట్ర ఉన్నతాధికారులు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన్ సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నాగర్‌కర్నూల్ సీపీఓగా పూర్తి అదనపు బాధ్యతలను ఆయన స్వీకరించారు.ఆయన వెంట సెలవుపై వెళ్తున్న సీపీఓ భూపాల్‌రెడ్డి ఉన్నారు.

## ఎమ్మెల్యే పట్టుదలే నియోజకవర్గ అభివృద్ధి



మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు హర్షవర్ధన్‌రెడ్డి, 60 ఏళ్ల అధికారంలో ఉన్న నీ కాంగ్రెస్ పార్టీ గ్రామానికి రోడ్డు కూడా వేయలేకపోయింది. ఇప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేయించిన ఘనత మా ఎమ్మెల్యేదే అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఒక్కరూపాయిఅవినీతి అక్రమాలకు తావు లేకుండా ప్రతి ఒక్క లబ్దిదారునికి స్వయంగా అందిస్తున్నారన్నారు. ఇంకా జూనియర్ కళాశాల విషయానికొస్తే మరికల్‌లో స్థల వివాదంతో జూనియర్ కళాశాల, వెటర్నరీ యూనివర్సిటీ క్రీడా మైదానం తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయాయి. వీటన్నింటికి కారణం మీ కాంగ్రెస్ పార్టీ నాయకులే. ఏదేమైనా ఎన్ని అడ్డంకులు వచ్చినా అతి త్వరలో జూనియర్ కళాశాల ఏర్పాటయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరిన కొత్లాబాద్ యువత



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

**కోయిల్‌కొండ,ఆగస్టు 19 ప్రభాతవార్త:** నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మండలంలోని కొత్లాబాద్ యువత పార్టీలకతీతంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సమక్షలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన కొత్లాబాద్ యువతకు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యుతనుదేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని యువతకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.కృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, మాధవులు, భాస్కర్ పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికైన విద్యార్థికి సన్మానం

**చిన్నచింతకుంట,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన విద్యార్థి టి. నిక్షిత్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటి నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యాడు. నవోదయకు ఎంపిక కావడంపై సందీప పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య, ప్రిన్సిపల్ కృష్ణయ్యలు విద్యార్థికి శాలువాతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. మా పాఠశాలలో చదువుకుంటూ నవోదయ విద్యాలయానికి ఎంపిక కావడం మా పాఠశాలకు గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, నవీన్, అశోక్, రేవతి, రాగిణి, ఫాతిమా, శ్రీలత, దివ్య, అశ్విని పాల్గొన్నారు.



నవోదయకు ఎంపికైన విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

## గిరిజనులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలి



సంఘీభావం తెలుపుతున్న గిరిజనులు

**వెల్దండ, ఆగస్టు19, ప్రభాతవార్త:** రానున్న శాసనసభ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి గిరిజనులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్‌నాయక్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో శనివారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 46 వేల ఓట్ల పైబడి గిరిజనుల ఓట్లు ఉన్నాయని, అన్ని ప్రధాన పార్టీలు గిరిజనులకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే గిరిజనులకు ఎమ్మెల్యే కేటాయిస్తుందో ఆ పార్టీకే గిరిజనుల మద్దతు ఉంటుందన్నారు. లేకపోతే స్వతంత్ర అభ్యర్థిగా అయిన గిరిజనులను నిలుపుతామని, ఇప్పటి వరకు గిరిజనులకు అవకాశం రాలేదన్నారు. కార్యక్రమంలో డాక్టర్‌శివరాం,మోతిలాల్‌నాయక్,జైపాల్‌నాయక్,గోపాల్‌నాయక్, పంతు నాయక్, హరికిషన్‌నాయక్, అరుణ్‌నాయక్, రవినాయక్, మోత్యనాయక్, సుధీర్‌నాయక్,విజయ్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, శ్రీనునాయక్, పత్యానాయక్, రాంపాల్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## నూతన రైతు వేదిక భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**ఉట్కూర్,ఆగస్టు 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో నూతన రైతువేదికను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కొల్లూరు గ్రామంలో కురువ సంఘం కమిటి భవన నిర్మాణ పనులకై భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని కెసిఆర్ ఆధ్వర్యంలో మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు భీమా,రైతుబంధు,రైతులరుణమాఫీ,గృహలక్ష్మి పథకాలను దళితబంధు, బిసి బంధు అనేక పథకాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కార్యక్రమంలోజడ్పీటిసి అశోక్‌గౌడ్,ఎంపిపి లక్ష్మీనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి,రైతు సమన్వయ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి,మాజీ జడ్పీ టిసి అరవింద్, నిడుగుర్తి సర్పంచ్ యశోదమ్మ, కొల్లూరు సర్పంచ్ సరోజ, సమృద్ధి బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటి వినోద్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

**వనపర్తి టౌన్ ,ఆగస్టు 19, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన వనపర్తి జిల్లా నమస్తే తెలంగాణ మాజీ ఫోటో గ్రాఫర్ ప్రస్తుత డీపీఆర్‌వో, వ్యవసాయ శాఖ మంత్రి ఫోటోగ్రాఫర్ గుంటి వినోద్ సాగర్‌కి రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటో గ్రాఫర్ అవార్డుకు ఎంపికైనట్లు తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు భాస్కర్ శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో కేటగిరీ 1 లో పల్లె అందాలు లో కన్సోలేషన్ అవార్డు గుంటి వినోద్ సాగర్‌కు లభించింది. ఈ అవార్డును ఈనెల 20న రవీంద్రభారతిలో జరిగిన సభలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అందుకోనున్నారు. ఈ సందర్భంగా గుంటి వినోద్ సాగర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైన పల్లె అందాల ఫోటో



గుంటి వినోద్ సాగర్

## ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 19 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని కేటాయించిన ఐదు క్లస్టర్‌లో భాగంగా ఒక క్లస్టర్ను గద్వాల చేనేత కార్మికులకు ప్రకటించడం వలన చేనేత కార్మికులు హర్షంవ్యక్తం చేస్తే బిజెపి పార్టీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ చైక్ దగ్గర ప్రధానమంత్రి నరెంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంమాటల ప్రభుత్వంకాదని చేతుల ప్రభుత్వని నిరూపించడానికి ఇదో చిన్న ఉదాహరణని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని టిఆర్ఎస్ 2018వ సంవత్సరంలో గద్వాల పర్యటనకు వచ్చి ఇక్కడ చేనేత కార్మికులకు హ్యాండ్లూమ్ పార్కుకు శంకుస్థాపన చేసి పార్కు అభివృద్ధి కొరకు తక్షణమే 14 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పినేటికి ఐదు సంవత్సరాలు గడిచిన ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మా నాయకురాలు డికె అరుణ చొరవతో నడిగడ్డ చేనేత కార్మికులను గుర్తించి చేనేత కార్మికులకు క్లస్టర్ మంజూరు చేయించినందుకు నరెంద్రమోడీకి డికె అరుణకు నడిగడ్డ చేనేతతరపున హృదయపూర్వకంగాధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అక్కల రమాదేవి, కౌన్సిలర్ రజక జయశ్రీ, బిజెవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యులు నెమలికంటి అంజి, సీనియర్ నాయకులు భాస్కర్‌యాదవ్, కిరణ్, బిజెపి మహిళామోర్చా ఉపాధ్యక్షురాలు భారతి,సత్యమ్మ, ఏర్వ రామస్వామి, నీలినాగన్న, సాక్రెసూరి, సురెందర్, ఆంజనేయులు, శేఖర్, వాసు, రామన్న పాల్గొన్నారు.



ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

### - కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**వెల్దండ, ఆగస్టు 19, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండలం భైరాపూర్ గ్రామానికి చెందిన లింగయ్యకు మంజూరైన రూ.1లక్ష ఎల్‌ఓసీ చెక్కును హైదరాబాద్‌లోని తన నివాసంలో గ్రామ సర్పంచ్ దార్లకుమార్‌తోకలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్ ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

## సాంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం!

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, ఆగస్టు19, ప్రభాతవార్త:** వెల్దండ మండలం సిలోనిబావితాండ మున్నసాబ్ ఆలయంలో నిర్వహించిన మహాభోగ్ బండారు పూజా కార్యక్రమానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నసాబ్ దేవాలయాభివృద్ధి రూ.3 లక్షలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు మున్నసాబ్ ఆశీస్సులు ఉండాలన్నారు.ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి గిరిజన సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికి సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మగ్లీతాక్యానాయక్, వరలక్ష్మిపంతులనాయక్,ఉప సర్పంచ్ లక్ష్మణ్, రమేష్, సురేష్, హన్మంతు, బిచ్యా, చంద్రు,లచ్చిరాం, జయరం, రమేష్, తండా వాసులు తదితరులు ఉన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ

**కోయిల్‌కొండ,ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండలోని శ్రీరామకొండ వద్ద నూతనంగా బస్టాండ్ నిర్మించేందుకు భూమిపూజ శనివారం చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ కృష్ణయ్య తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని బస్టాండ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పేట సమన్వయకర్త ఛైర్మన్ రవిందర్‌రెడ్డి,ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, బస్టాండ్ కాంట్రాక్టర్ బుచ్చిరెడ్డి,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య యాదవ్, నారాయణ గౌడ్, రాజు, గణేష్, నాగేష్, లక్ష్మి నారాయణగౌడ్ పాల్గొన్నారు.



బస్టాండ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

## నూతన రైతువేదిక భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఉట్కూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** ఉట్కూర్ మండల కేంద్రం పరిధిలోని నిడుగుర్తి గ్రామంలో నూతన రైతు వేదిక ప్రారంభించారు. అలాగే కొల్లూరు గ్రామంలో కురువ సంఘం కమిటి భావన నిర్మాణ పనులకై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని కెసిఆర్ ఆధ్వర్యంలో మరోసారి టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతుభీమా, రైతుబంధు, రైతుల రుణమాఫీ, గృహలక్ష్మి పథకాలను దళితబంధు, బిసిబంధు, అనేక పథకాలతో టిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో టిఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందనితెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి అశోక్‌గౌడ్, ఎంపిపి లక్ష్మి నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడులక్ష్మారెడ్డి, రైతుసమన్వయ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి అరవింద్, నిడుగుర్తి సర్పంచ్ యశోదమ్మ, కొల్లూరు సర్పంచ్ సరోజ, సమృద్ధి బిఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగాల మండల నూతన తహసీల్దార్‌గా జమీల్ బాధ్యతలు

**లింగాల, ఆగస్టు 19 ప్రభాతవార్త:** లింగాల మండల నూతన తహసిల్దార్‌గా జమీల్ శనివారం బాధ్యతలు చేపట్టారు. లింగాల మండలంలో విధులు నిర్వహించిన తహసిల్దార్ మునిరొద్దిన్ బదిలీపై తెల్కపల్లి మండలానికి వెళ్లారు. అదేవిధంగా లింగాల మండలంలో డిప్యూటి తహసిల్దార్‌గా విధులు నిర్వహంచిన ముబినాబేగం నాగర్‌కర్నూల్‌లో ఆర్డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. పెద్దకొత్తపల్లి మండలంలో విధులు నిర్వహించిన డిప్యూటి తహసిల్దార్ పట్టాభి లింగాల మండలానికి డిప్యూటి తహసిల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధితులు స్వీకరించిన తహసిల్దార్‌జమీల్‌కు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేశారు. రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలు సహకరించాలని కోరారు.



## కాంగ్రెస్ మద్దిగట్ల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మల్లయ్య

**భూత్పూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ మద్దిగట్ల గ్రామ కమిటిని శనివారం భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కెసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. గ్రామకమిటిఅధ్యక్షుడిగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా వెంకట్రాంరెడ్డి, రవిందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## ఆర్థిక చేయూతనిచ్చిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఖిల్లాఘణపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన కుమ్మరి శ్రీనివాసులు తన కుల వృత్తి చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో గ్రామ యువకులు మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్‌కు విషయం తెలిపారు. ఈ విషయాన్ని మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్ వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థిక సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు మేఘారెడ్డి పట్ల హర్షం వ్యక్తం చేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘణపూర్ మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, వార్డు సభ్యులు జన్ను మధు, మునగాలబాబు, ప్రకాష్, పాషా, చంద్రపాల్ రెడ్డి, టీఎంఆర్ యువజన సంఘం సభ్యులు ఆదికేశవరెడ్డి, శశివర్ధన్‌రెడ్డి, శేషు, నరేష్, నవీన్, నరేష్, లోకేష్, జహంగీర్, వెంకటేష్, శ్రీను, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్థిక సాయం

**అడ్డాకుల, ఆగస్టు19, ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం కన్మనూరు గ్రామానికి చెందిన విద్యార్థి లక్ష్మిప్రియ (15) శనివారం అకస్మాత్తుగా మృతి చెందిన విషయం పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామ సర్పంచ్ అనంత మద్దిలేటి విద్యార్థి దహన సంస్కారాల నిమిత్తం ఖర్చులకు డబ్బులు లేవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి వివరించారు. విషయం తెలుసుకున్న మంత్రి తక్షణమే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల ద్వారా రూ.10వేలు పంపించగా విద్యార్థి తల్లి చెన్నమ్మకు అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో పెద్దమందడి బీఆర్‌ఎస్ అధ్యక్షులు వేణు యాదవ్, బలీదుపల్లి ఎంపీటీసీ గణేష్, కన్మనూరు ఉప సర్పంచ్ రాజవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, తెలంగాణ ఉద్యమకారుడు రాఘవేంద్ర సాగర్, శ్రీనివాస్ , మోహన్ రెడ్డి, మల్లేష్, కృష్ణయ్య, మాసన్న ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**అడ్డాకుల, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తు మండల జడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల ఫోటోగ్రాఫర్స్ మహేష్ యాదవ్, సుందర్, రవి యాదవ్, రాజరత్నం, నవీన్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, భాస్కర్ గౌడ్, రమేష్, నాయకులు మద్దూరి చంద్రమోహన్‌రెడ్డి, మండలకో ఆప్షన్‌ఖాజాగోరి, మండల యువజన సంఘం అధ్యక్షులు ఎలుసరి బాలరాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జహంగీర్‌గోరి, మదనాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసులు, మురళి, కిన్నెర దానియెలు, శ్రీను, అయ్యన్న, భాస్కర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మరో విశ్వరూప సభను విజయవంతం చేయండి

**వనపర్తి విద్యా విభాగం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని త్రివేణి జూనియర్ కళాశాలలో ఎమ్మెస్‌ఎఫ్ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మహేష్ హాజరై ఈ ఆగస్టు చివరివారంలో హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల మరో విశ్వరూప సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. చట్టసభల్లో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ ఉన్న ఎస్సీ వర్గీకరణపై , మాట ఇచ్చి చేపట్టడం లేదని, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ కూడా మాదిగ వర్గీకరణను ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో విఫలమైందని, ఇకనైనా ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి మాదిగ విద్యార్థి సంఘం తమ వంతు ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని మీరందరూ సహకరించాలని ఆయన విద్యార్థులను కోరారు. అనంతరం జిల్లా కన్వీనర్ పరుశరాములు ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థి కమిటీలను ఏర్పాటు చేశారు. బాలుర కమిటీ అధ్యక్షులుగా కిరణ్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా శైలజ, ఉపాధ్యక్షులుగా అజిత, నందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కొమ్ము చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ నాగరాజు , మండల కన్వీనర్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. కళాశాల కమిటీ అధ్యక్షులు ప్రశాంత్ మాదిగ, జశ్వంత్ మాదిగ, ఉపాధ్యక్షులు కుమారి మాదిగ, సరస్వతి మాదిగ, అధికార ప్రతినిధి హరిత మాదిగ, కళ్యాణి మాదిగ, ప్రధాన కార్యదర్శి సరిత మాదిగ, భాను ప్రకాష్ మాదిగ, గోవర్ధన్ మాదిగ, కార్యదర్శి సరస్వతి మాదిగ, ప్రతిభ మాదిగ, కోశాధికారి ఆనంద్ మాదిగ, ప్రకాష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు రాహుల్ తేజ మాదిగ, సరస్వతీ మాదిగ, మహేష్ మాదిగ, ఉష మాదిగ, చందు మాదిగ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

**● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు19 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శనివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను నినాదంతో నూతన కలెక్టర్ కార్యాలయం నుండి కృష్ణవేణి చౌక్ వరకు ఏర్పాటు చేసిన 5కె రన్‌ను జెండాఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను, రాబోయే ఎన్నికల కోసం ఓటరు కార్డులు సవరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకుగాను ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో ఎవరైనా అన్నతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలని అన్నారు. ముందుగానే ఓటుహక్కు ఉన్నవారు ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా అని ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ నేను తప్పక ఓటువేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటుహక్కుపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఓటు అమూల్యమైనదని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపిలను ఓటుహక్కు ద్వారా ఎన్నుకుంటామని, డబ్బు, మద్యం ఇతర ఆకర్షణలకులొంగకుండా ఓటు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసిల్దార్‌లు, ఎంపిడిఓలు, ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




5కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్, ఓటుహక్కు వినియోగించుకుంటామని ప్రమాణం చేస్తున్న దృశ్యం

# గ్రామాలలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకపోతున్నాయి

**▶▶ అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం అబ్రహాం ▶▶ రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే**



**ఇటిక్యాల, ఆగస్టు19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ధర్మవరం గ్రామ పంచాయతీలో గల బి వెంగన్నపల్లి గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం, అదేవిధంగా మరో 10లక్షల రూపాయలతో బి వెంగన్నపల్లి గ్రామం నుండి దువాసిపల్లి గ్రామం వైపు వెళ్లే మార్గమధ్యలో ఉన్న వాగుపై కల్వర్టు నిర్మాణానికి శనివారం అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం హాజరై స్థానిక సర్పంచ్ మధునాయుడుతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యు అబ్రహం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతులు ప్రజలకు కల్పించేందుకు సిసి రోడ్లు, వాగులపై కల్వర్టుల నిర్మాణాలు చేపడుతుందని ప్రభుత్వ నిధులతో చేపట్టే పనులను ప్రజాప్రతినిధులునాణ్యత ప్రమాణాలు పాటించిసకాలంలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకపోతున్నాయని త్వరలో జరిగే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని గులాబీ పార్టీ జెండాతోనే పేదల జీవితాలలో వెలుగులు నింపుతాయని వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ ఉంటే నిలవాలని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం, జడ్పీటిసి రాజును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మధునాయుడు, వడ్డేపల్లి జడ్పీటిసి రాజు, వడ్డేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఈదన్న నాయుడు, సోలన్న పాల్గొన్నారు.

# తెలంగాణ నమ్మకం సీఎం కేసీఆర్

**● వీఆర్‌ఏలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం ● వీఆర్‌ఏ కుటుంబాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి**

**వనపర్తి టౌన్ , ఆగస్టు 19, ప్రభాతవార్త:** తెలంగాణ నమ్మకం సీఎం కేసీఆర్ అని, వీఆర్‌ఏలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందూ గార్డెన్‌లో శనివారం ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన వీఆర్‌ఏ కుటుంబాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీఆర్‌ఏలందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి వివిధ శాఖలలో నియమించామని మంత్రి పేర్కొన్నారు. వచ్చిన అవకాశాన్ని అందరూ సంతోషంగా సద్వినియోగం చేసుకోవాలని, నిర్లక్ష్యం నిరాధరణకు గురైన ప్రతి వర్గాన్ని చేరదీస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆత్మాభిమానంతో జీవించాలని 23వేలమంది వీఆర్‌ఏలను సీఎంకేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని అన్నారు. గ్రామ సేవకులు అనే అనాగరిక భాషను తొలగించి వీఆర్‌ఏలు అని పేరు మార్చామని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను చేశామని అన్నారు. దేశంలో ప్రభుత్వ ఉద్యోగులు అత్యధిక వేతనాలు అందుకుంటున్నది తెలంగాణ రాష్ట్రంలోనే అని ఆయన అన్నారు. ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులను, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుంటున్నామని మంత్రి అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణది దేశంలో అగ్రస్థానం అని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



వీఆర్‌ఏ కుటుంబాల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



సమావేశానికి హాజరైన వీఆర్‌ఏలు

# మైనార్టీ సంక్షేమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**మైనార్టీలకు లక్ష రూపాయలు అందించిన ఏకైక నాయకుడు సీఎం కెసిఆర్ : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 19 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనార్టీ సోదరుల ఆర్థిక సహాయం కింద 100 శాతం సబ్సిడి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ 100 శాతం సబ్సిడి ద్వారా 52 మందికి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత పాలకులు గత ప్రభుత్వాలు మైనార్టీలను కేవలం ఒక ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారు. కాని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ మైనార్టీ సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్దిదారుల లబ్ధిపొందే విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఆడపిల్ల పుడితే భారంగా భావించే నాటి నుండి తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి పుట్టిందని సంతోషించే స్థాయికి తీసుకొచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వం సీఎం కెసిఆర్ అన్నారు. గతంలో ముస్లిం మైనార్టీలను ఓటర్లుగా మాత్రమే గత పాలకులు భావించారని సీఎం కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష నూట పదహారు రూపాయలు అందిస్తున్నారన్నారు. పేద, ముస్లిం విద్యార్థులకోసం గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి మీద లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేస్తోంది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టుతిమ్మప్ప, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, జడ్పీ వైస్ ఛైర్మన్ సరోజమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపిలు ప్రతాప్‌గౌడ్, విజయ్, జడ్పీటిసి రాజశేఖ్, వైస్ ఎంపిపిలు సుదర్శన్‌రెడ్డి, రామకృష్ణనాయుడు, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మాజిద్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమాన్‌సాబ్, గద్వాల, ధరూర్, కెటిదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు రాముడు, డిఆర్ విజయ్, ఉరుకుందు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు వేణు, ఆయా గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



మైనార్టీ సబ్సిడీ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

## యాదవ కమ్యూనిటీ కంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ



**అడ్డాకుల, ఆగస్టు 19, ప్రభాతవార్త:** అడ్డాకుల మండల కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ్ కమిటీ కంపౌండ్ వాల్ నిర్మాణానికి జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి తన సొంత నిధులతో కంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్‌విండో అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాజా ఘోరి, స్థానిక గ్రామ సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్, శ్రీకృష్ణ యాదవ్ కమిటీ సభ్యులు రమేష్, శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, వెంకటేష్, కృష్ణయ్య యాదవ్, దాసరి నాగన్న, బాలస్వామి, గొల్ల మైబు, భాస్కర్, పవన్ యాదవ్, శివ, చిన్న బుచ్చన్న యాదవ్, నాయకులు దేవేందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ఎలుసరి బాలరాజు, జహంగీర్, గోరి, తిమ్మాయిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, రాములు, మునగల లక్ష్మయ్య, కిన్నెర దానియెలు, మనోహర్, శ్రీను, రవి, ప్రశాంత్, పరుశరాములు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**వీపనగండ్ల , ఆగస్టు 19, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల ఫోటోగ్రాఫర్ల అధ్యక్షుడు అంజి యాదవ్, ఉపాధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ... ఫోటోగ్రాఫర్ల జీవన శైలి చాలా కష్టంతో కూడుకుని ఉంటుందని, స్మార్ట్ ఫోన్లు వచ్చిన తరువాత ఫోటోగ్రాఫర్లకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని, అయినా ఫోటోగ్రాఫర్లు ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండాఫోటోగ్రాఫర్లు సమాజానికి తెలిసేటట్టుగా ఎన్నో ఫోటోలు తీస్తున్నారని వాటి వలన సహజత్వం ఉట్టిపడేటట్లుగా ఫోటోలు తీస్తున్నారని వారన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులు శ్రీను, శేఖర్ యాదవ్, గఫూర్, రఘు, ఈశ్వర్‌గౌడ్, గోపికృష్ణ, బొల్లారం రాజు, వీపనగండ్ల , చిన్నంబావి మండలాల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.



లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఫోటోగ్రాఫర్లు

## కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటో

**- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



రక్తదానం చేస్తున్న ఫోటోగ్రాఫర్స్

**వనపర్తి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మనిషి జీవితానికి మరణం ఉంటుంది కానీ సజీవంగా ఉండే తీపి జ్ఞాపకమే ఫోటోగ్రఫీ అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ...కాలగర్భంలో కలి సిన చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటో అని అన్నారు. అలాంటి ఫోటోగ్రఫీ వృత్తిని జీవనంగా చేసుకని వ్యక్తిగత లబ్ధితో పాటు సమాజానికి పరోక్షంగా సేవలు అందిస్తున్న ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రాఫర్ సభ్యులు వారి పిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలని అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో మంచి ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఫోటోగ్రాఫర్లకు సూచించారు. అంతకుముందు ఫోటో, వీడియో గ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, గాంధీ విగ్రహాలతో పాటు ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్లురఫీ, జబ్బార్, రాము, ఫోటోగ్రాఫర్ యూనియన్ గౌరవ అధ్యక్షురాలునిర్మల, అధ్యక్షుడు సూగూరు రాము, యాదగిరి, నిరంజన్, కుమార్, నజీర్, ఈశ్వర్, బాలు, శ్రీను, సూరి, ముజీబ్, శ్యాం, శివ పాల్గొన్నారు.

## కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లాలో పండుగగా నిర్వహించాలి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



**వనపర్తి టౌన్, ఆగస్టు19, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 26న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్నివనపర్తి జిల్లాలోఒక పండుగ వాతావరణంగా మార్చాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఐడీవోసి ప్రజావాణి హాల్‌లో మండల అభివృద్ధి అధికారులు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో 26వ తేదీన సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం, సంపద వనాలు, ఆసరా పింఛన్‌లో మరణించిన జీవిత భాగస్వామికి ఆసరా పింఛన్ కల్పించడం, ఉపాధి హామీ ద్వారాపండ్ల తోటలసాగు, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలు, దళితబంధు, కుల వృత్తులు వారికి లక్ష రూపాయల ఆర్థికసహాయం, పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారు. పారిశుద్ధ్యం హరితహారం ద్వారా ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్ది రూపు రేఖలు మార్చేయాలని సూచించారు. పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించి హరిత హారం మొక్కలను పర్యవేక్షించే విధంగా చూడాలని ఆదేశించారు. పీడీ డీఆర్‌డీవో నర్సింలు, డీఎఫ్‌వో నవీన్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, వ్యవసాయ అధికారి సుధాకర్, ఈఈ పంచాయతీ రాజ్ అధికారి, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**మక్తల్, ఆగస్టు19 ప్రభాతవార్త:** అదనపు కలక్టర్ మక్తల్ మండలంలోని పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న గ్రామ పంచాయతీ నిధులు ఎలా వినియోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వీధుల గుండా నడుస్తూ పారిశుద్ధ్య పనులు గమనించి వానాకాలం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే నర్సరీని సందర్శించి మొక్కల పెంపకాన్ని బాగా చేపట్టాలని చెప్పారు. డంపింగ్ యార్డు స్మశాన వాటిక, పల్లె ప్రకృతివనంలను సందర్శించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కల్పనా కృష్ణమాచారి, వార్డు మెంబర్ డి. వెంకటేష్, ఎంపిటిసి పావని, ఎపిఎం గౌరీశంకర్, పంచాయతీకార్యదర్శిమహేష్, గ్రామస్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

